RNI: TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 పేజీలు : 6 శుక్రవారం 02 ఆగస్టు 2024

Digital Edition

# వయనాడ్ లో పర్యటించిన రాహుల్ గాంధీ, ప్రియాంకా

**మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్**



కేరళలోని వయనాడ్లో కొండచరియలు విరిగిపడ్డ ఘటనలో మృతిచెందిన వారి సంఖ్య 288కి చేరుకుంది. అయితే.. ప్రమాదానికి కేంద్ర స్థానమైన చూర్మలాలో గురువారం రాహుల్ గాంధీ, ప్రియాంకా పర్యటించారు. అక్కడ బాధిత కుటుంబాలను పరామర్శించారు. మెప్పాడిలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో బాధితులను కలుసుకున్నారు. అక్కడ నుంచి డాక్టర్ మూపెన్స్ మెడికల్ కాలేజీకి వెళ్తున్నారు. మెప్పాడీలో రెండు రిలీఫ్ క్యాంప్లు ఉన్నాయి.రాహుల్, ప్రియాంకాలతో పాటు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ఎంపీ కేసీ వేణుగోపాల్ కూడా ఉన్నారు. వయనాడ్ లోక్సభ స్థానం నుంచి రాహుల్ గాంధీ 2019లో గెలుపొందారు. ఆ తర్వాత ఈ ఏడాది ఎన్నికల్లోనూ ఆయన విజయం సాధించారు. కానీ రాయ్బరేలీలో కూడా లోక్సభ స్థానాన్ని నెగ్గడంతో.. వయనాడ్ స్థానాన్ని ఆయన వదులుకున్నారు. అయితే వయనాడ్ నుంచి ప్రియాంకా గాంధీ .. ఉప ఎమ్మికలో పోటీ పడే అవకాశాలు ఉన్నాయి.

# శాసనసభలో కీలక ప్రకటన చేసిన ముఖ్యమంత్రి

## ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లలో వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అమలుచేస్తాం

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్



ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లలో వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి స్వాగతించారు. తీర్పు వెలువరించిన రాజ్యాంగ ధర్మాసనానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. విద్య, ఉద్యోగ, ఇతర రంగాల్లో ఉపకులాలకు ప్రయోజనం చేకూరేలా ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లను వర్గీకరించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందంటూ అత్యున్నత న్యాయస్థానం తీర్పు చెప్పిన నేపథ్యంలో గురువారం శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి కీలక ప్రకటన చేశారు.సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఏబీసీడీ వర్గీకరణ అమలుపై అన్ని రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతోన్న ఉద్యోగ నియామకాల ప్రక్రియలో కూడా మాదిగ, మాదిగ ఉప కులాలకు రిజర్వేషన్లు అమలు చేసేందుకు చర్యలు చేపడుతామని, అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకోస్తామని సీఎం తెలిపారు.ప్రజాప్రభుత్వం ఏర్పడిన వెంటనే రిజర్వేషన్ల వర్గీకరణ అంశంపై 2023 డిసెంబర్ 23న ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు, మంత్రివర్యులు దామోదర రాజనర్సింహా అడ్వొకేట్ జనరల్ ఢిల్లీకి వెళ్లి, సుప్రీంకోర్టులో ఈ కేసు విజయవంతం అయ్యేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తుచేశారు.

# ధరణి పోర్టల్ భూమాతగా.

## కొత్త రేషన్ కార్డుల జారీకి ఆమోదం

**మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్:**

కొత్త రేషన్ కార్డుల జారీకి తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షత నిర్వహించిన కేబినెట్ సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో పలు అంశాలకు సంబంధించి కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది.

ధరణి పోర్టల్ ను భూమాతగా మారుస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే పైలట్ ప్రాజెక్ట్ కింద సాగర్ లోని ఓ మండలం ఎంపికకు నిర్ణయం తీసుకుంది. వయనాడ్ మృతులకు తెలంగాణ కేబినెట్ సంతాపం తెలిపింది. వయనాడ్ బాధితులకు ఆర్థికసాయం చేయాలని నిర్ణయించింది. అలాగే సిరాజ్, నిఖత్ జరీన్ లకు డీఎస్పీ ఉద్యోగాలిస్తూ నిర్ణయం తీసుకుంది. గౌరవెల్లి ప్రాజెక్టుకు రూ.437కోట్లు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.



# సీఎంతో కలిసి సంబరాలు జరుపుకున్న ఎమ్మెల్యేలు

**మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్:**





ఎస్సీరిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు రాజ్యాంగధర్మాసనం తీర్పును స్వాగతించి,తెలంగాణలో వెంటనే అమలు చేస్తామనిప్రకటించేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డికి మంత్రులు, ఎమ్మెల్యేలుకృతజ్ఞతలు తెలియజేశారు. శాసనసభలోనిసీఎం కార్యాలయంలో స్వీట్లుతినిపించుకుని సంబురాలుజరుపుకొన్నారు.సీఎంను కలిసినవారిలో సీనియర్ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యేలు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మందుల సామేల్, కడియం శ్రీహరి, తోట లక్ష్మీకాంతరావు, కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, కాలే యాదయ్య, ఇతర ప్రజాప్రతినిధులు ఉన్నారు.

### ఈ ప్రభుత్వం అందరిది

# మీ అందరివాడిగా ఉంటా

**మన సాక్షి గొంతుక డెస్క్**

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. కర్నూలు జిల్లా సున్నిపెంటలో నిర్వహించిన 'మన నీరు-మన సంపద' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సుప్రీం తీర్పుపై స్పందించారు. "సామాజిక న్యాయం, దామాషా ప్రకారం ప్రతి వర్గానికి న్యాయం చేయడం తెదేపా సిద్ధాంతం. గతంలో వర్గీకరణకు సంబంధించి ఏబీసీడీలుగా కేటగిరీ తీసుకొచ్చాను. అందరికీ న్యాయం జరగాలి. ఎన్నికల్లో టికెట్ల కేటాయింపు కూడా అలాగే చేశాం. ఈ ప్రభుత్వం అందరిది.. మీ అందరివాడిగా ఉంటా" అని చంద్రబాబు తెలిపారు.



## 30 ఏళ్ల పోరాటంలో న్యాయం గెలిచింది

**మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్:**



ఎస్సీ, ఎస్టీ వర్గీకరణల్లో వర్గీకరణకు సుప్రీంకోర్టు పచ్చ జెండా ఊపింది. ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం చారిత్రక తీర్పు ఇచ్చింది. సుప్రీంకోర్టు తీర్పుపై మందకృష్ణ మాదిగ స్పందించారు. ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు.సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం. ఏనాటికైనా ధర్మమే గెలుస్తుందని నిరూపితమైంది. ఈ పోరాటంలో చాలా మంది అసువులబాశారు. సుప్రీం కోర్టులో న్యాయం గెలిచింది. ఈ విజయం కోసం 30 ఏళ్ల నుంచి పోరాటం చేస్తున్నాం. ఎన్ని కష్టాలు ఎదురైనా అంకిభావంతో జాతి పోరాడింది. వర్గీకరణ పోరాటాన్ని నీరుగార్చుందుకు యత్నించారు. ఎస్సీ వర్గీకరణకు తీర్పు ఇచ్చిన న్యాయమూర్తులకు ధన్యవాదాలు. ఈ తీర్పుతో తెలంగాణలో 11శాతం, ఆంధ్రప్రదేశ్లో ఏడు శాతం మాదిగలకు రిజర్వేషన్ దక్కే అవకాశం ఉంది. ఉద్యోగ నోటిఫికేషన్లలో వర్గీకరణ వెంటనే చేయాలి.విద్యాసంస్థల్లో కూడా వర్గీకరణకు అనుకూలంగా రిజర్వేషన్ చేయాలి. ఉద్యమాన్ని దెబ్బతీసే కుట్రలు జరిగాయి. కొంతమంది వెన్నుపోటు పొడిచారు. సమాజం యావత్తు మాదిగల వైపు నిలబడింది. ఎన్నో రాజకీయ పార్టీలు, వ్యక్తులు మా వైపు నిలబడ్డారు. న్యాయాన్ని, ధర్మాన్ని బతికించడం కోసం మా వైపు నిలబడ్డ అండ ధన్యవాదాలు అందించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు.

# ఘనంగా ఈదులకంటి ప్రతాపరెడ్డి జన్మదిన వేడుకలు

**మనసాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం**



జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో లయన్ ఇ.ప్రతాప్ రెడ్డి పూర్వ రీజియన్ చైర్ పర్సన్ పుట్టిన రోజు సందర్భంగా లయన్స్ క్లబ్ శ్రీ సాయి జనగామ ప్రెసిడెంట్ జి. రవీందర్ రెడ్డి,కోశాధికారి నిమ్మ లింగా రెడ్డి, సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు తీగల సిద్ది మల్లయ్య , జిల్లెల్ల సిద్దా రెడ్డి,నల్లగొని బాలకిషన్, లింగాల నర్సి రెడ్డి మరియు సభ్యులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు.

# సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణపై తీర్పు చరిత్రాత్మకం.

వర్గీకరణ తోనే మాదిగ మాదిగ ఉపకులల భవిష్యత్తులి

సుదీర్ఘ పోరాటంలో అండగా ఉన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.

పైస రాజశేఖర్ మాదిగ
ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు.

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.



జనగామ జిల్లా బచ్చన్నపేటసుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ సమర్థిస్తూ తీర్పు వెల్లడించిన సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు తీర్పును హర్షిస్తూ టపకాయలు పేల్చి సంతోషాన్ని వ్యక్తం చేశారు ,ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు పైస రాజశేఖర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ,30 ఏళ్ల పోరాటాన్ని ఆరు దశాబ్దాల మాదిగ జాతి ఆకాంక్షను నెరవేర్చిన మందకృష్ణ మాదిగకి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు పైస రాజశేఖర్ మాదిగ అన్నారు,అధర్మం మీద ధర్మం అసత్యం మీద సత్యంఒటమి మీద విజయంగెలిచిందనిసుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని నిలబెట్టిందని,సామజిక న్యాయం వైపు నిలబడిందని. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనమనిముప్పై ఏళ్ళు ఉద్యమాన్ని నిలబెట్టిన మంద కృష్ణ మాదిగ సంకల్పానికి ఇది నిదర్శనమని వారు అన్నారు,ఈ విజయం మాదిగల విజయంగా అమరవీరుల విజయంగా ఉద్యమానికి సహకరించిన అన్ని వర్గాల ప్రజల విజయంగా భావిస్తూ బచ్చన్నపేట మండల కేంద్రంలో టపాకాయలు కాల్చి సంబరాలు నిర్వహించడం జరిగింది మిఠాయిలు పంపిణీ చేసుకుంటూ మాదిగ జాతికి నిజమైన స్వాతంత్రం వచ్చిన రోజుగా భావించుకుంటూ సంబరాలు నిర్వహించిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ విభాగాల నాయకులు మాదిగ జాతి ప్రజలు,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అల్వాల ఎల్లయ్య, ఎంఎస్పి సీనియర్ నాయకులు అల్వాల నరసింగరావు, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి అల్వాల రాజు ,ఎంఎస్పి మండల ఇన్చార్జి పాకాల కుమారస్వామి, ఎం ఎస్ పి సీనియర్ నాయకులు నల్ల అంజయ్య, మాదిగ మాజీ సర్పంచ్ గందమల్ల ఇస్తారి ,బేడ బుడగ జంగం మండల అధ్యక్షుడు సిరిపాటి రాందాస్, యూత్ జిల్లా అధ్యక్షులు చింతల కర్ణాకర్, ఎరుకాల సంఘ నాయకులు కూరకుల రవి,కూరకుల సుభాష్,నాయకులు వేచరేణి వెంకటేష్,అల్వాల అజయ్,అల్వాల స్వామి రాగిశెట్టి జయరాజు,కర్రె లక్ష్మి నారాయణ,కొలుగురి రాములు,కర్రె మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# దళిత వర్గాల్లో సంతోషం.

**నియోజకవర్గ కోఆర్డినేటర్ జంగిటి నరేష్.**

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.



జనగామ జిల్లా బచ్చన్నపేటసుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ మీద తీర్పు ఇవ్వడం యావత్ దేశ దళిత జాతి గర్వించదగ్గ విషయంగా జనగామ నియోజకవర్గ కోఆర్డినేటర్ జంగిటీ నరేష్ కుమార్ వ్యాఖ్యానించారు, అంతేకాకుండా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన వెనువెంటనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, ఎస్సీ వర్గీకరణ అంశాన్ని అమలు చేస్తానని అసెంబ్లీ సాక్షిగా చెప్పడం ఎంతో సంతోషకమని వర్గీకరణ అమలు చేసిన తర్వాతనే ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వాలని ఇన్ని రోజులు కేవలం కులం మాత్రం అభివృద్ధి చెందింది కానీ వర్గం అభివృద్ధి చెందలేదు, ఇప్పుడు ఎస్సీ కులంలో ఉన్న అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయని ఉద్యోగాలు గాని విద్యార్థులకు కాలేజీ స్కూల్లో చదువుకునే అవకాశాలు కానీ ఇంతకుముందు కన్నా గొప్పగా ఉంటాయని అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగం కన్నా రిజర్వేషన్ కన్నా ఇది రెండవ రిజర్వేషన్ గా దళిత జాతి భావించాలని అన్నారు,మందకృష్ణ మాదిగ గడిచిన 30 సంవత్సరాలుగా ఎంతో పోరాటం చేశారని వారి పోరాట స్ఫూర్తి ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ జరిగిందని తెలిపారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ హామీ వెంటనే నెరవేర్చాలి

మనసాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి కాప్రా








కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కామారెడ్డిలో జరిగిన బీసీ డిక్లరేషన్ సభలో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు చేయడానికి ప్రయత్నం చేయకపోవడమే కాకుండా అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు చేసిన అన్యాయంపైన, స్థానిక ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి దాని పైన కూడా స్పష్టత లేకపోవడంను నిరసిస్తూ రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు గంధముల ఆనంద్ గౌడ్ పిలుపు మేరకు ఓబీసీ మోర్చా మే డ్చల్ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ఈ రోజు ఉదయం 11 గంటలకు నిరసన ప్రదర్శన నిర్వహించి, కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు ,ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ సదానందం ముదిరాజ్ గారు,డి.వెంకటేష్ గారు,యాంజల పద్మయ్య గారు,జి.ఆంజనేయులు గారు,ఓబీసీ మోర్చా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జె.వి.యన్. మంగేష్ కుమార్ గారు,మహేంద్ర యాదవ్ గారు,జిల్లా ప్రధాన కార్యదర్శులు కిషోర్ కుమార్ పోలాకి , జి.భాను చందర్ , రాష్ట్ర నాయకులు వాసంశెట్టి శ్రీనివాస్ గారు, టి.వినయ్ శంకర్ ,సుధారవి ,సుజాత ,నాగరాజు మొదలగు నాయకులు పాల్గొనడం జరిగింది.

# సామాజిక సేవ ప్రతి ఒక్కరి బాధ్యత

**సామాజిక సేవలో మార్కెట్ చైర్మన్.**
**నల్ల నాగుల శ్వేతా వెంకటాచారి.**

**మనసాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కట్కూరు ప్రాథమిక పాఠశాలలో, చేర్యాల మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటాచారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు మేక శ్రీనాథ్, సహకారంతో విద్యార్థులకు, టై ,బెల్టులు అందించడం జరిగింది అని, అనంతరం వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలని, విద్యార్థుల పట్ల ఎన్నో సేవ కార్యక్రమాలు చేశామని, రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని, అన్నారు. ఈ కార్యక్రమంలో విద్య కమిటీ చైర్మన్, పల్లపు దీపారాణి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకం : పోతుల సంజు

కంగ్టి, ఆగస్టు 01, మన సాక్షి గోంతుక:-



ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని, కంగ్టి మండల చాప్టా బి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు పోతుల సంజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల,ఈ వర్గీకరణకు సహకరించిన పెద్దలకు, మేధావులకు, ప్రజా ప్రతినిధులకు,ఆయన మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ వర్గీకరణ 30 సంవత్సరాల పోరాటం ఫలితంగా మందకృష్ణ మాదిగ కృషి వల్ల ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

**నిరసన వ్యక్తం చేసిన బి ఆర్ఎస్ నాయకులు.**

**మనసాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పిలుపు మేరకు,జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు,బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రధాన చౌరస్తాలో సిఎం రేవంత్ రెడ్డి, దిష్టిబొమ్మను జనగామ జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి ఆధ్వర్యంలో దహనం చేసి నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్న అసెంబ్లీలో జరిగిన సబితా ఇంద్రారెడ్డి ఆడబిడ్డపై చేసిన ఆరోపణల కొరకు, సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పాలి, అలాగే గత బిఆర్ఎస్ ప్రభుత్వం కరువు నేల అయిన బచ్చన్నపేట మండలంలో, గోదావరి జలలతో చెరువులు కుంటలు, నింపి శశ్యామలం చేసిందని, ఇప్పుడు ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం, గోదావరిలోనీరు ఉన్న, నీళ్లు అందించక నారుమడులు ముదిరిపోయి, రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందని, ఇది నాయకులు గుర్తించాలని లేనిచో, పోరాటం చేసి నీళ్లు సాధిస్తామని అన్నారు, రుణమాఫీ అందరికీ కావడంలేదని దానిపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో, మాజీ,వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, మండల కోఆర్డినేటర్ ఎండి ఫిరోజ్, ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కనకయ్య గౌడ్ , పట్టణ అధ్యక్షులు నరేందర్,సీనియర్ నాయకులు కృష్ణంరాజు, వడ్డేపల్లి మల్లారెడ్డి ,సిద్ధిరాంరెడ్డి, మాజీ సర్పంచ్, కొప్పురపు శ్రీనివాస్ రెడ్డి, ముశిని రాజుగౌడ్ ,రాజ నరసయ్య, ఈదులకంటి ప్రతాప్ రెడ్డి,పర్వతం మధు ప్రసాద్, దబ్బకుంటపల్లి కర్ణాకర్ రెడ్డి ,సోషల్ మీడియా కన్వీనర్ కరుణాకర్ రెడ్డి, కర్నాల వేణు ,జూకంటి కిష్టయ్య, బొమ్మెన ఆంజనేయులు, గుర్రపు, రమేష్ పార్టీ నాయకులు,మాజీ ప్రజప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# నిండు సభలో తెలంగాణ ఆడబిడ్డలను అవమానించిన రేవంత్ రెడ్డి సభ సాక్షిగా క్షమాపణలు చెప్పాలి

మన సాక్షి గొంతుక న్యూస్ మెదక్ ప్రతినిధి



శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ మహిళా శాసనసభ్యుల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ, సీఎం వెంటనే క్షమాపణ చెప్పాలని మెదక్ పట్టణంలోనీ మున్సిపల్ కార్యాలయం ఎదుట బస్టాండ్ రోడ్డుపై సీఎం దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. అనంతరం రహదారి నిర్బంధం చేసి డౌన్ డౌన్ రేవంత్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు. ఈ అహంకారపు ధోరణి మానుకోవాలని మరియు వారు మ్యానిఫెస్టోలో ప్రకటించిన ఆరు పథకాలు మరియు వాటిలో ఉన్న ఉప పథకాలు వెంటనే అమలు చేయాలని తెలంగాణలో ప్రజా పాలన కాదు రాక్షస పాలన కొనసాగుతుందని తీరు మార్చుకోవాలని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలపట్టణ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డమీద కృష్ణ గౌడ్సీనియర్ నాయకులు ఆకిరెడ్డి కృష్ణారెడ్డి చింతల నరసింహులు కౌన్సిలర్స్ వంజరి జయరాజ్ ప్రభు రెడ్డి కసాపురం మధు మాజీ కౌన్సిలర్స్ పెరిక కిషన్ ఏనుగుల రాజు గోవిందు అంకం చంద్రకళ మహమ్మద్ గౌస్ నాయకులు అజ్గర్ అలీ గుండు బాలరాజ్ ఎన్నారపు యాదగిరి తుమ్మల లక్ష్మీనారాయణ మహమ్మద్ ఇస్మాయిల్ ఫజల్ రుక్మాచారి చాకలి శ్రీను నరేందర్ గౌడ్ ముకుందం తిరుపతి హుస్సేన్ గోపాల్ యువ నాయకులు పూసల సంతోష్ సంఘ శ్రీకాంత్ గంజి నవీన్ కిరణ్ చాన్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కిష్టంపేట అంగన్వాడి 1, 2, సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు

మన సాక్షి గొంతుక, ఆగస్టు 01. (చెన్నూర్) :



చెన్నూర్ ప్రాజెక్టులోని కిష్టంపేట సెక్టర్ లో గల కిష్టంపేట గ్రామంలోని 1, 2, అంగన్వాడీ సెంటర్లో గురువారం తల్లిపాల వారోత్సవాలను అంగన్వాడి సూపర్వైజర్ మాధవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ బాలింత స్త్రీలు బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని, ముర్రు పాలు బిడ్డకు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తుందని, ముర్రుపాలలో చాలా ఉపయోగాలు ఉన్నాయని, బాలింత తల్లులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సుగుణ, అమృత, ఏఎన్ఎం పోసక్క, ఆశ వర్కర్లు తల్లులు, బాలింతలు పాల్గొన్నారు.

# తల్లిపాలే శిశువుకు శ్రీరామరక్ష

## సిడీపీవో నాగమణి వెల్లడి

మన సాక్షి గొంతుక / షాద్ నగర్ ప్రతి నిధి:-



తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని సిడీపీవో నాగమణి అన్నారు. ఫరూఖ్ నగర్ మండలం వెలి జర్ల గ్రామంలోని తల్లిపాల వారోత్సవాలను అంగన్వాడి కేంద్రంలోని కార్యక్రమాన్ని ఉమాకాంత ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ... తల్లిపాలే శిశువుకు అమృతంతో సమానమని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు.గర్భిణీ మహిళలకు, బాలింతలకు తల్లి పాల ప్రాముఖ్యతను వివరించారు. బిడ్డ పుట్టిన గంట లోపు కచ్చితంగా తల్లిపాలు ఇవ్వాలని, ముర్రు పాలలో తగిన పోషకాలు, విటమిన్లు, ఖనిజ లవణాలు వుంటాయని చెప్పారు. బిడ్డ పుట్టిన మొదటి గంటలోపే తల్లికి వచ్చే పాలను ముర్రుపాలు అంటారు. వీటిని కచ్చితంగా శిశు వుకు తాపించాలి. ఈ పాల వల్ల రోగ నిరోధకశక్తి పెరగడమే కాకుండా సమతుల్యమైన పోషకపదార్థాలు అందుతాయి. ఇందులో మాంసపు కృత్తులు పోటీన్లు, ఏ, సీ, డీ, ఇ, కే మిటమిన్లు, కొవ్వు, చక్కర పదార్థాలు, మినరల్ బిడ్డకు అందుతాయి. ఇవన్నీ బిడ్డలో రోగ నిరోధకశక్తిని పెంపొందిస్తాయి. బిడ్డలకు ఆరు నెలల వరకు తల్లిపాలు ఇస్తే మంచింది.

## తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలు

తల్లిపాలు తాగడం వల్ల బిడ్డతోపాటు తల్లికి కూడా ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. తల్లుల్లో రొమ్ము క్యాన్సర్‌ను నియంత్రిస్తుంది. బిడ్డ మెదడు చురుకుగా మారి వారిలో ప్రతిభను కూడా పెంచుతుంది. తల్లిపాలు తాగే శిశువు పెరుగుదలకు జ్ఞానేంద్రియాలు ఉత్తేరించడానికి ఉపయోగపడుతాయి. బిడ్డకు కావాల్సిన ఇనుము, కాల్షియం తల్లిపాల ద్వారా లభించడం వల్ల బిడ్డలో రక్తహీనత ఏర్పడదు. తల్లిపాలు సులభంగా జీర్ణం అవుతాయి. శిశువుకు మలబద్ధంకం, కడుపునొప్పి వంటి సమస్యలు రావని గర్భిణీలకు బాలింతలకు పలు సూచనలు సలహాలు చేశారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు గర్భిణీలు బాలింతలు చిన్నారులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలే బిడ్డలకు సంపూర్ణ ఆహారం

మన సాక్షి గొంతుక, ఆగస్టు 01. (చెన్నూర్)




చెన్నూర్ మండల పరిధిలోని ఎలకపేట అంగన్వాడి కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలను అంగన్వాడీ టీచర్ %వీ%. సుమలత ప్రారంభించారు. బిడ్డకు ముర్రుపాలు వ్యాధి నిరోధక శక్తిని ఇస్తాయని, తల్లిపాలు ప్రాముఖ్యత వాటిలోని పోషకాలు గురించి, తల్లిపాలు బిడ్డకు సంపూర్ణ ఆహరమన్నారు. ఆరు నెలల వరకు కేవలం బిడ్డకు తల్లిపాలు మాత్రమే పట్టాలన్నారు. బిడ్డ తల్లి పాలు త్రాగడం వలన ప్రేమ, అనుబంధం పెరుగుతుందని తెలిపారు. తల్లులకు అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, కిషోర్ బాలికలు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకం

## దళితనాయకులు బొడ్డు ప్రవీణ్

మనసాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.



జనగామ జిల్లా బచ్చన్నపేటమూడు దశాబ్దాల న్యాయ పోరాటాన్ని గుర్తించి చారిత్రాత్మక తీర్పు వెలువరించిన సుప్రీంకోర్టు న్యాయస్థానానికి మరియు, మంద కృష్ణ మాదిగ సుధీర్ఘ పోరాటంలో న్యాయం గెలిచింది రాబోయే రోజుల్లో ఎస్సి వర్గీకరణ ద్వారా విద్య, ఉద్యోగాలతో పాటు అన్ని రంగాల్లో అవకాశాలు వస్తాయన్నారు . ఈ పోరాటంలో అమరులైన ఎమ్మార్పీఎస్ కార్యకర్తల కు జాతి మొత్తం ఋణ పడి ఉంటుంది అన్నారు.సహకరించిన మేధావులకు మరియు విద్యావంతులకు అందరికి కృతజ్ఞతలు తెలిపారు రాబోయే రోజుల్లో మాదిగలకు అన్ని రంగాల్లో సమన్యాయం దక్కుతుందని అన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

## ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షులు దోడల వెంకటేష్ యాదవ్

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు

## 30 సంవత్సరాల కల సాకారం చేసుకున్న మందకృష్ణకు అభినందనలు

మన సాక్షి గొంతుక/షాద్ నగర్ ప్రతినిధి:-



ఎస్సీ వర్గీకరణ కు అనుమతిస్తూ సుప్రీం ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమైనదని భారతీయ జనతా పార్టీ ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షుడు దోడల వెంకటేష్ యాదవ్ అన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణకు అనుకులంగా సుప్రీం తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు.దేశ అత్యున్నత న్యాయ స్థానం ఇచ్చిన ఈ తీర్పును స్వాగతిస్తున్నాం, ఈ గొప్ప తీర్పు ఇచ్చిన న్యాయమూర్తులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చొరవతోనే ఎస్సీల 30 ఏళ్ల కల నెరవేరింది.ఎస్సీల వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేసిన పోరాటం ఫలించింది.ఎన్నికలకు ముందు ప్రధాని మోదీ ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ కోసం ఎంతగానో కృషి చేశారని గుర్తుచేశారు.బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు తీసేస్తారంటూ తప్పుడు ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఇవాళ సుప్రీం కోర్టు ఇచ్చిన ఈ తీర్పు చెంప పెట్టు లాంటిదని తన అభిప్రయాన్ని వెల్లడించారు.కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పదు అనడానికి ఈ తీర్పే ఉదాహరణ .ఎస్సీ వర్గీకరణకు సహకరించి ఆ వర్గాల చిరకాల కల నెరవేరేలా కృషి చేసిన ప్రధాని మోదీకి, కేంద్ర మంత్రులు అమిత్ షా, కిషన్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియపరిచారు.ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరగని పోరాటం చేసిన మందకృష్ణ మాదిగను గత ప్రభుత్వాలు మోసం చేస్తే.. ఇచ్చిన మాటను బీజేపీ నిలుపుకుందని సగర్వంగా చెబుతున్నారు.ఈ దేశంలోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి , అభ్యున్నతి బీజేపీతోనే సాధ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ విషయం ఈ తీర్పుతో మరోసారి రుజువైంది. ఎస్సీ వర్గీకరణ క్రెడిట్ పూర్తిగా బీజేపీదే.. ఈవిషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు చేసిందేమీ లేదు.ఈ తీర్పుతో ఎస్సీ సామాజిక వర్గాలకు మేలు జరుగుతుందని ఆశిస్తున్నాను.

మన సాక్షి గొంతుక
శుక్రవారం 02 ఆగస్టు 2024

# అన్ని వర్గాల వారికి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటా

## తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు

**మన సాక్షి గొంతుక న్యూస్ మెదక్ ప్రతినిధి**









లోకకళ్యాణార్థం కోసం.. వేద పండితులు పూజలు నిర్వహించడం శుభసూచకం అని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు అన్నారు. గురువారం మెదక్ పట్టణంలోని నూతన కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా ఉన్న బ్రాహ్మణ సంఘ భవన స్థలం వద్ద బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పవిత్ర ఆషాడ మాసాన్ని పురస్కరించుకోని లోక కళ్యాణార్థం అమ్మవారి అనుగ్రహం కోరి మెదక్ పట్టణ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అభిషేచనం మరియు శ్రీసూక్త లలిత సహస్ర నామ పారాయణం పూజా కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు %–% వాణి లు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని ఆయన పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, ఉప్పల రాజేష్, బొజ్జ పవన్, కౌన్సిలర్ నర్మద శ్రీదర్ యాదవ్, చంద్రభవన్ అశోక్, కౌన్సిలర్ శమి, శివదయాల్, మేడి మధుసూదన్, దుర్గ ప్రసాద్, లింగం, లక్కరు శ్రీనివాస్, పద్మారావు, ఆవుల రాజిరెడ్డి, మాయ శ్రీను, శ్రీనివాస్ చౌదరి, మహేశ్ గౌడ్, సంగమేశ్వర్, గూడూరి శంకర్ గౌడ్, మందుగుల గంగాధర్, అశోక్, లక్ష్మణ్, గూడూరి క్రిష్ణ, ముత్యంగౌడ్, బాని, నాగిరెడ్డి లతో పాటు పట్టణ బ్రాహ్మణ సంఘం పెద్దలు, వేద పండితులు భాష్యం మధుసూదన చార్య, వైద్య శ్రీనివాస్, రాజు, పండిత్ రావ్, క్రిష్ణమూర్తి లతో పాటు తదితరులు పాల్గోన్నారు.సన్మాన కార్యక్రమంలో...మెదక్ జిల్లా స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారిగా విధులు నిర్వహించిన ఆర్. నాగరాజు ను స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టిఎన్జిఓ భవనంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మైనంపల్లి హన్మంతరావు పాల్గోని శాలువాతో సత్కరించారు.ఎగ్జిపిషన్ కమ్ సేల్ ప్రారంభం...మెదక్ పట్టణంలోని స్థానిక మాయా గార్డెన్స్ లో ది చెన్నై సిల్క్స్ ఎగ్జిబిషన్ కమ్ సేల్ షాపింగ్ కాంప్లెక్స్ ను గురువారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు ప్రారంభించారు.

## ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న చిరకాల వాంఛ నెరవేరిన శుభ తరుణం

### ఆలేరు రైల్వే ఎస్సీ ఎస్టీ బ్రాంచ్ మోహన్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ఆలేరు:**



ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లలో వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతించారుఆలేరు రైల్వే ఎస్సీ ఎస్టీ బ్రాంచ్ మోహన్.ఈ సందర్భంగా తీర్పు వెలువరించిన రాజ్యాంగ ధర్మాసనానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు.విద్య,ఉద్యోగ,ఇతర రంగాల్లో ఉపకులాలకు ప్రయోజనం చేకూరేలా ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లను వర్గీకరించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందంటూ అత్యున్నత న్యాయస్థానం తీర్పు చెప్పిన నేపథ్యంలో వారు హర్షం వ్యక్తం చేస్తూ,తెలంగాణ రాష్ట్ర యావత్ మాదిగ సామాజిక వర్గానికి అభినందనలు తెలియజేస్తూ,సుప్రీం కోర్టు న్యాయవాదులకు,కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లలో వర్గీకరణ పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ మధ్యాహ్నం అన్ని ఎస్టీ,ఎస్సీ ఆఫీస్ లోని అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలోని జనార్ధన్,శ్రవణ్,రేణుబాబు, భాస్కర్,కిరణ్,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణ చారిత్రక ఘట్టం

## జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర నాయకులు యాసారపు కరుణాకర్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ టౌన్:**



సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ గారి బెంచ్ గురువారం చారిత్రాత్మకమైన తీర్పును వెలువరించిందని దీనితో మాదిగలు గత 30 సంవత్సరాల నుండి చేస్తున్న పోరాటం ఫలించింది అని జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర నాయకులు యాసారపు కరుణాకర్ అన్నారు.మాదిగలకు విద్య ఉద్యోగాలలో జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించిన గౌరవనీయులు మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ను స్థాపించి గత 30 సంవత్సరాల నుండి చేసిన అలుపెరుగని పోరాటం,ఎమ్మార్పీ ఎస్ నాయకులు,కార్యకర్తలు, మాదిగ ప్రజలు చేసిన త్యాగాలకు ఈ రోజు తో నిరీక్షణ ఫలించింది అని అన్నారు.రాష్ట్రాలు ఎస్సీ,ఎస్టీ ఉప వర్గీకరణ చేసుకోవచ్చన్న సుప్రీంకోర్టు తీర్పుతో వర్గీకరణకు సహకరించిన అన్ని రాజకీయ పార్టీలకు,నాయకులకు ప్రజాసంఘాలకు, కుల సంఘాలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# మరమ్మత్తులకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు

రామాయంపేటజిల్లా పరిషత్ బాలుర పాఠశాల భవనాన్ని, ఇతర ప్రభుత్వ భవనాలను అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు పరిశీలన ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

రామాయంపేట మున్సిపాలిటీలో అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు విస్తృత పర్యటన

మన సాక్షి గొంతుక /న్యూస్ మెదక్ ప్రతినిధి



రామాయంపేట జిల్లా పరిషత్ బాలుర వసతిగృహా మరమ్మత్తులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రతి విద్యార్థి సమగ్రాభివృద్ధికి అధికారులు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు అన్నారుమంగళవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు మెదక్ జిల్లా రామాయంపేట మండలం లో జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా పరిశీలించారు వసతి గృహంలోని తరగతి గదులు, వంట గది, భోజన శాల, డార్మెంటరీ లను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రామాయంపేట జిల్లా పరిషత్ బాలుర వసతి గృహాన్ని, ఇతర ప్రభుత్వ భవనాలను సందర్శించడం జరిగిందని శిథిలావస్థలో ఉన్న భవనానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు భాగంగా సంబంధిత ఇంజనీర్ల ద్వారా ప్రతిపాదనలు సిద్ధం చేసి మరమ్మత్తులు చేయించి ఉపయోగం లోకి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకున్నాయనివిద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.పాఠశాలలోని తరగతి గదిలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను అదనపు కలెక్టర్ పరీక్షించారు. ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని అదరపు కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ ,రామాయంపేట తాసిల్దార్ రజని, సంబంధిత మండల విద్యాశాఖ అధికారి, ఎంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# శంషాబాద్, కూరగాయలు మార్కెట్లో అంగరంగ వైభవంగా బోనాలు

కూరగాయల మార్కెట్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు

నల్ల పోచమ్మ ఆలయం,శంషాబాద్ మున్సిపాలిటీ కూరగాయల మార్కెట్లో, పాల్గొన్న బీజేవైఎం నాయకులు మేకల ఆనంద్ ముదిరాజ్లి

శంషాబాద్ పట్టణం లో కూరగాయల మార్కెట్ భోనాలు అధ్యక్షులు. సుభాష్ రెడ్డి,మెట్టు రమేష్, జితేధర్ ముదిరాజ్
కౌన్సిలర్ మేకల వెంకటేష్




%వఇ% అధ్యక్షులు నరేందర్ సంజీవ రావు కొన్నామోలా దేవేందర్ మేకల సిద్దులు కుమార్ శివశంకర్ బుర్థికర్ శంకర్ బొబ్బిలిలోకేష్ రాజేందర్ కే.నరేష్ శ్రీనివాస్ లీగ్గం స్.సతీష్ మెరుగు పండు అర్జున్ ప్రవీణ్ శివ మార్కెట్ సభ్యులు,నువ్వు పెద్దపులి లెక్క గొడితివిరో .. బెమ్మాండం బద్దలు గొట్టేయ్ రో.. సీటి గొట్టీ బయలెల్లు .. చత్రీ బట్టీ బయలెల్లు దంకా ఇస్తూ దత్తర్లు .. కమ్మా ఇంచూ దల్లర్లు అంటూ శంషాబాద్ పట్టణంలోని కూరగాయల మార్కెట్ లో జోరుగా బోనాల సందడి నెలకొంది.



ఈసారి బోనాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. బోనాల వేడుకల్లో తనదైన శైలిలో చర్నకోల చేతపట్టి పోతురాజులతో విన్యాసాలు చేయిస్తూ తనదైన శైలిలో నృత్యం చేశారు. మేకల వెంకటేష్ కౌన్సిలర్ బోనాల వేడుకల్లో పోతురాజులు చేస్తున్న విన్యాసాలతో సమానంగా తగ్గేదే లేదు అంటూ వేసిన చిందులు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జోర్దార్ గా పట్టణంలో జరిగిన బోనాలకు కూరగాయల అర్ధిదారులు, మార్కెట్ కమిటీ, కార్యక్రమాలకు పెద్ద ఎత్తున హాజరయ్యారు. పట్టణంలోని కమిటీ,అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల వేడుకకు అర్థిదారులు, రైతులు హాజరై భక్తులతో కలిసి ఆడి పాడారు. అదేవిధంగా నల్ల పోచమ్మ ఆలయం, భక్తులకు ఉత్సాహం కల్పించారు.

దుష్టశక్తులను తరిమేద్దాం –మేకల ఆనంద్ ముదిరాజ్

బోనాల పండుగ అనగానే తెలంగాణ ప్రాంత ప్రజల మనస్సులు పులకరిస్తాయి. పురాణగాధలు, చారిత్రక సంఘటనలతో సంబంధం లేకుండా ఆయా ప్రాంతాల రైతులు బంధుమిత్రుల కుటుంబాలతో కలిసి మెలిసి ఈ పండుగ జరుపుకుంటారని బోనాల కార్యక్రమంతో గ్రామదేవతల చల్లని ఆశీస్సులతో దుష్టశక్తులను తరిమేద్దామని మేకల ఆనంద్ పిలుపునిచ్చారు. బోనాల సందడి సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గ్రామీణ వాతావరణంలో నివసించే కుటుంబాల్లో బంధాలను, అను బంధాలను పెంపొందించే వారధి బోనాలు అని అన్నారు. శంషాబాద్ మార్కెట్ కొచ్చే రైతులకు వాసుల ప్రత్యేక పండుగగా ఇది సుప్రసిద్ధం అని, బోనాలు అమ్మవారిని వివిధ రూపాల్లో పూజించే హిందువుల పండుగని, ఈ పండుగ ప్రధానంగా తెలంగాణలో జరుపుకుంటున్నామని అన్నారు. గ్రామాల్లో కులవృత్తుల సంప్రదాయం ప్రకారం బోనాల వేడుకలను భారీ ఎత్తున నిర్వహిస్తారనీ పండుగ మొదటి మరియు చివరి రోజులలో ఎల్లమ్మ, పోచమ్మ, మైసమ్మ దేవిలకి ప్రత్యేక పూజలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో,జెర్కొని శంకర్,కొంకరి సతీష్,మెరుగు,మురళి,ఉదయ్,పండు శ్రీకాంత్,,గ్రామ పెద్దలు
బీజేపీ నాయకులు కార్యకర్తలు

## ఎస్సీ వర్గీకరణకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

బిజెపి ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు ఉడుగుల మహేష్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/రఘునాథపల్లి:



రాష్ట్రాలు ఎస్సీ/ఎస్టీ ఉప వర్గీకరణ చేసుకోవచ్చు అని సుప్రీంకోర్టు తీర్పు అనుకూలంగా రావడం యావత్ మాదిగ జాతి విజయం గా భావిస్తున్నానని బీజేపీ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు ఉడుగుల మహేష్ అన్నారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ జాతి కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు విజయాన్ని అంకితం చేస్తున్నాం,30 సంవత్సరాలుగా ఉద్యమాన్ని నడిపిస్తున్న మంద కృష్ణన్న కు యావత్తు జాతి రుణపడి ఉంటుంద పత్రికా ముఖంగా తెలియజేస్తున్నా,దీనికి సహకరించిన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి,అమిత్ షా కి,బీజేపీ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి కి మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్,ప్రస్తుత కేంద్ర మంత్రివర్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అన్నారు.